RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ - సంపుటి :11 - సంచిక :322- పేజీలు :8- వెల :రూ :3- ఆదివారం 14 , ఏప్రిల్ 2024

## హై లైట్స్

## రుణమాఫీ, బోనస్ ఏమైంది..?



-ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు

హైదరాబాద్ - వాస్తవ తెలంగాణ : ప్రజలను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని, లోకసభ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు డిమాండ్ చేశారు. దౌల్తాబాద్‌లో జరిగిన నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ యువత సమావేశంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పీ వెంకట్రామరెడ్డితో కలిసి పాల్గొన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీజేపీ చేసిందేమి లేదని.. ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయన్నారు. నల్లధనం తెచ్చి పేదల ఖాతాల్లో వేస్తామని మోసం చేశారని.. పేదలకు చేసిందేమీ లేదని, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిందనన్నారు.మాయమాటల రఘునందన్ గురించి దుబ్బాక ప్రజలకు తెలుసునన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. రూ.2 లక్షల రుణమాఫీ ఏమైందని, రైతు భరోసా, వడ్లకు రూ.500 బోనస్ ఏమైందని ప్రశ్నించారు. దౌల్తాబాద్‌కు వచ్చేటప్పుడు మిరుదొడ్డిలో మహిళా రైతులతో మాట్లాడానని, వడ్లు ఎవరూ కొనడం లేదని వాపోయారని తెలిపారు. మహాలక్ష్మి ద్వారా రూ.2500, నిరుద్యోగ భృతి కూడా మోసం చేశారన్నారన్నారు. జాయింట్ కలెక్టర్, కలెక్టర్‌గా పనిచేసిన పీ వెంకట్రామరెడ్డి అందరికీ సుపరిచితుడేనని, ఇక్కడి అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారన్నారు. గతంలో దుబ్బాకలో అనాథలు రాధారాధికలకు అండగా ఉండి.. విద్యాబుద్ధులు చెప్పించి, పెళ్లి కూడా చేసిన మనసున్న వ్యక్తి అన్నారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళు లర్పించిన కేసీఆర్

హైదరాబాద్ - వాస్తవ తెలంగాణ : రంగారెడ్డి : ఈ నెల 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. చేవెళ్ల ప్రజా ఆశీర్వాద సభా వేదికపై అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్లలో నిర్వహించిన బీఆర్ఎస్ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ బరిలో ఉన్న సంగతి తెలిసిందే. చేవెళ్ల వేదిక నుంచి కేసీఆర్ లోక్‌సభ ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్నారు.



అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి



# దేశంలో ఎన్నికల వేడి



తమిళనాడు - వాస్తవ తెలంగాణ :ప్రస్తుతం దేశంలో సార్వత్రిక ఎన్నికల వేడి నడుస్తోంది. నేతలంతా ప్రచారంలో బిజీగా ఉన్నారు. ఈ క్రమంలోనే తమిళనాడులో ఇండియా కూటమి తరపున ప్రచారం చేస్తున్నారు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ. కోయంబత్తూరులో కూటమి బహిరంగ సభకు వెళ్లాల్సి ఉండగా.. మార్గమధ్యంలో ఓ స్వీట్ షాపు వద్ద ఆగారు రాహుల్. రోడ్డు డివైడర్ క్రాస్ చేసి ఆ షాపులోకి వెళ్లడంతో.. అక్కడున్న వారందరూ ఆశ్చర్యానికి గురయ్యారు. అక్కడి స్పెషల్ స్వీట్‌ను టేస్ట్ చేసిన రాహుల్.. షాపు ఓనర్, అక్కడి వర్కర్స్‌తో కాసేపు ముచ్చటించారు. ఆపై వారితో ఫోటోలు దిగారు. ఈ క్రమంలో రాహుల్ అక్కడ స్పెషల్‌గా లభించే ఒక కిలో మైసూర్‌పాక్ కొనుగోలు చేశారు.అయితే, కొనుగోలు చేసిన స్వీట్స్ ప్యాకెట్ ఎవరి కోసం అని అడగ్గా.. మై బ్రదర్ స్టాలిన్ కోసం అని రాహుల్ చెప్పారు . అనంతరం, కూటమి తలపెట్టిన పబ్లిక్ మీటింగ్ వద్దకు వెళ్లిన రాహుల్.. ఆ మైసూర్‌పాక్ స్వీట్ ?బాక్స్‌ను తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌కు అందించారు. ఈ సందర్భంగా తన కోసం స్వయంగా రాహుల్ స్వీట్స్ తేవడంతో స్టాలిన్ ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. ఉద్వేగంతో రాహుల్‌ని హత్తుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రాహుల్-స్టాలిన్ మధ్య బాండింగ్ చూసి.. కాంగ్రెస్, డీఎంకే కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాహుల్ గాంధీ కల్మషం లేని మనసు అని నెటిజన్స్ కామెంట్స్ పెడుతున్నారు.

# ఏపీ సీఎం జగన్‌పై రాయితో దాడి..

## ఎడమ కంటికి గాయం!



వాస్తవ తెలంగాణ న్యూస్ : ఏపీ సీఎం వైఎస్ జగన్ బస్సు యాత్రలో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ఓ ఆగంతకుడు జగన్‌పై రాయితో దాడికి పాల్పడ్డాడు. బస్సుయాత్రలో భాగంగా సింగ్‌నగర్‌కు చేరుకున్న జగన్.. బస్సుపై నుంచి ప్రజలకు అభివాదం చేశారు. ఈ క్రమంలోనే ఓ ఆగంతకుడు జగన్‌పై రాయిని విసిరారు. అత్యంత వేగంగా వచ్చిన రాయి.. జగన్ ఎడమ కంటి కనుబొమ్మపై తగిలింది. జగన్‌తో పాటు పక్కనే ఉన్న ఎమ్మెల్యే వెల్లంపల్లి ఎడమ కంటికి సైతం గాయమైంది.ఏపీ సీఎం జగన్‌కు వైద్యులు వెంటనే ప్రథమ చికిత్స అందించారు. అయితే జగన్‌పై క్యాట్ బాల్‌తో దాడి చేసినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కాగా, ప్రథమ చికిత్స అనంతరం జగన్ మళ్లీ బస్సు యాత్ర కొనసాగించారు. కాగా, జగన్‌పై దాడిని వైసీపీ నేతలు ఖండించారు. జగన్‌కు వస్తున్న ప్రజాభిమానాన్ని ఓర్వలేక టీడీపీ వర్గాలే ఇలాంటి పిరికిపంద చర్యకు దిగాయని ట్విట్టర్ (ఎక్స్) వేదికగా వైసీపీ విమర్శించింది. కార్యకర్తలు అందరూ సంయమనంగా ఉండాలని సూచించారు. ఈ దాడిపై రాష్ట్ర ప్రజలందరూ మే 13వ తేదీన సమాధానం చెబుతారని పేర్కొంది.

## గేమ్ ఇన్ ఇండియా'పై గేమర్లతో

# ప్రధాని మోదీ సమావేశం.



డిల్లీ - వాస్తవ తెలంగాణ : దేశంలో మోదీ చేపట్టిన విన్నూత్న కార్యక్రమాల జాబితాలో మరో రంగం కీలక స్థానం సంపాధించుకుంది. గేమర్స్?తో సమావేశం నిర్వహించడం దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. మోదీకి అన్నింటిపట్ల ఉన్న అభిరుచి, దార్శనికతకు ఇది తార్కాణంగా భావిస్తున్నారు టెక్కీలు. అయితే పబ్ జీ లాంటి యాక్షన్ ప్లానింగ్ గేమ్స్ పై కేంద్రం కొన్ని ఆంక్షలు విధించినటప్పటికీ వాటిని నిషేధించే దిశగా చర్యలు తీసుకోలేదు. దీనికి కారణం దేశ యువత దీనిపై చూపిస్తున్న మక్కువను మోదీ పసిగట్టారనే చెప్పాలి.దేశంలో మోదీ చేపట్టిన విన్నూత్న కార్యక్రమాల జాబితాలో మరో రంగం కీలక స్థానం సంపాధించుకుంది. గేమర్స్?తో సమావేశం నిర్వహించడం దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. మోదీకి అన్నింటిపట్ల ఉన్న అభిరుచి, దార్శనికతకు ఇది తార్కాణంగా భావిస్తున్నారు టెక్కీలు. అయితే పబ్ జీ లాంటి యాక్షన్ ప్లానింగ్ గేమ్స్ పై కేంద్రం కొన్ని ఆంక్షలు విధించినటప్పటికీ వాటిని నిషేధించే దిశగా చర్యలు తీసుకోలేదు. దీనికి కారణం దేశ యువత దీనిపై చూపిస్తున్న మక్కువను మోదీ పసిగట్టారనే చెప్పాలి. యువతరం నాడిని పట్టుకోవడంలో సిద్ధహస్తులు మోదీ. అయితే అలాంటి మహోత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. భారతదేశంలోని ప్రముఖ గేమర్లతో చిట్ చాట్ నిర్వహించి వారితో మమేకం అయ్యారు. గేమింగ్ వర్సెస్ గ్యాంబ్లింగ్ అనే అంశంపై చర్చ నడిచింది. ఇందులో ఏడు మంది గేమర్స్ పాల్గొన్నారు.

ఈ సమావేశం తరువాత ప్రధాని మోదీ గేమింగ్ పరిశ్రమను జీఎస్టీ పరిధిలోకి తీసుకువస్తారనే ఊహాగానాలకు తెరపడింది. మహిళా గేమర్ పబ్ జీ పై ఇచ్చిన వివరణ మోదీని బాగా అకట్టుకుంది. ఈ గేమ్ తో పాటు పలు ఆన్లైన్ గేమ్స్ విషయంలో రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించడంలో ఆమె కీలక అంశాలను పేర్కొంది. భారతదేశంలో ప్రస్తుతం గేమింగ్ పరిశ్రమ విస్తృతంగా విస్తరిస్తోంది. దీన విలువ రూ. 15,000 కోట్ల కంటే ఎక్కువగా ఉంది. ఇది రాబోయే రోజుల్లో రూ. 33,000 కోట్ల స్థాయిని దాటవచ్చని అంచానా వేసింది. దీని కోసం తాము కృషి చేస్తున్నట్లు వివరించింది. ప్రధాని మోదీని కలిసిన ప్రముఖ గేమర్‌లలో అనిమేష్ అగర్వాల్ (8బిట్‌థగ్), మిథిలేష్ పాటంకర్ (మిత్‌పాట్), పాయల్ ధరే (పాయల్ గేమింగ్), నమన్ మాథుర్ (సోల్‌మోర్టల్), గణేష్ గంగాధర్ (స్కరోస్సీ), తీర్థ మెహతాతో పాటు అన్షు బిష్త్ ఉన్నారు. వీటన్నింటితో పాటు, ప్రధాని మోడీ అనేక రకాల ఆటలను స్వయంగా ఆడి మంచి అనుభూతిని పొందారు. ఈ గేమింగ్ రూపకల్పనలో గేమింగ్ క్రియేటర్స్, గేమర్స్ ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి కూడా అడిగారు. గేమింగ్ రంగాన్ని మరింత అభివృద్ధి.. మోదీతో మాట్లాడుతున్న సమయంలో, గేమింగ్ పరిశ్రమకు నియంత్రణ తీసుకురావాలని ఒక గేమర్ తన అభిప్రాయాన్ని చెబుతూ ప్రధాని మోదీని కోరారు. తద్వారా నైపుణ్యం ఆధారిత గేమింగ్‌కు గుర్తింపు

## తెలంగాణ రైతులకు

# తీపికబురు



హైదరాబాద్ - వాస్తవ తెలంగాణ :తెలంగాణలో ప్రస్తుతం వరిధాన్యం కొనుగోళ్లకు ప్రత్యేకంగా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల ద్వారా ఇప్పటికే పంట కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. తాజాగా.. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రైతులకు తీపి కబురు చెప్పారు. గతంలో వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇస్తామని ప్రకటించగా.. బోనస్ అంశంపై కీలక ప్రకటన చేశారు. వరి ధాన్యానికి రూ.500ల బోనస్‌పై విధి విధానాలు రూపొందిస్తున్నామని తెలిపారు. త్వరలోనే రైతులకు బోనస్ ఇస్తామని చెప్పారు.ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలన్నీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని పండించిన ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. కావాలనే ప్రభుత్వంపై బీఆర్ఎస్, బీజేపీలు కుట్ర పూరితంగా బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ఆ రెండు పార్టీలు కలిసి కుట్ర చేస్తున్నాయన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా.. రాష్ట్రంలో 12 సీట్లలో తాము జెండా ఎగరేయబోతున్నామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.కాగా, రైతులను మోసం చేసే మిల్లర్లపై కఠినంగా వ్యవహరించాలని సీఎం రేవంత్ ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మార్కెట్ యార్డుల్లో తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసే మిల్లర్ల, ట్రేడర్ల ట్రేడ్ లైసెన్సులు రద్దు చేయనున్నట్లు వెల్లడించారు. అలాంటి వారిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలన్నారు. కొన్ని చోట్ల తేమ ఎక్కువగా ఉందని చెప్పి వ్యాపారులు, మిల్లర్లు ధరలో కోత పెడుతున్నారనే విషయం తమ దృష్టికి వచ్చిందని.. అలాంటివి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ధాన్యానికి కనీస మద్దతు ధర అమలయ్యేలా చూడాలని.. రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు

# శ్రీ షిర్డీ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 17న సీతారామచంద్రస్వామి కళ్యాణం- ఘనంగా శ్రీ షిరిడి సాయి సేవా ట్రస్ట్ రజతోత్సవాలు






ఉప్పల్, ఏప్రిల్ 13 (వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ ధర్మపురి కాలనీ శ్రీ షిర్డీ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 17 న సీతారామచంద్రస్వామి కళ్యాణం వైభవంగా జరగనుంది. అదే విధంగా ట్రస్ట్ రజతోత్సవాలను కూడా ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు శ్రీ శిరిడి సాయి సేవా ట్రస్ట్ ప్రెసిడెంట్ ఎం. మధుకర్ రెడ్డి , ట్రస్ట్ కార్యవర్గం ప్రతినిధులు శనివారం ఉప్పల్ ధర్మపురి సాయి బాబా గుడిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు అందించారు. శ్రీ షిర్డీ సాయి సేవా ట్రస్ట్ ప్రతి ఏటా సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహిస్తూ వస్తోంది. శ్రీ షిర్డీ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ధర్మపురి సాయి బాబా ఆలయ నిర్మాణం ఏర్పాటు చేసి 25 సంవత్సరాలు పూర్తి కావస్తోంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సాయి బాబా గుడి రజతోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 17 శ్రీరామ నవమి సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. ధర్మపురి సాయిబాబా గుడి దగ్గర నుండి బ్యాంక్ కాలనీ, ప్రశాంత్ నగర్, ఇందిరానగర్, కళ్యాణపురి, సీతారాం కాలనీ, రాఘవేంద్ర నగర్ ,అన్నపూర్ణ కాలనీ మీదగా సీతారాముల శోభాయాత్ర కూడా నిర్వహించనున్నట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ప్రతి కాలనీలో పెద్ద ఎత్తున స్వాగత ద్వారాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పి సురేందర్ గౌడ్, బి పరమేష్ కుమార్, పి వేణుగోపాల్, జనరల్ సెక్రటరీ పి రామారావు, ట్రెజరర్ ఎం మాణిక్ ప్రభు, జాయింట్ సెక్రెటరీ లు ఎం రత్న వేలు, టి భాస్కర్ రెడ్డి, మెంబర్స్ కె వి ఎస్ ఎల్ ఎన్ గుప్తా, కె ఎస్ ఎన్ మూర్తి, జి అనూప్ కుమార్, కే శ్రీనివాస్, డి రఘు నందన్, టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# ఈటెల రాజేందర్ గెలుపు కోసం కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ ఇంటింటికి ప్రచారం





**హబ్సిగూడ, ఏప్రిల్ 13 (వాస్తవ తెలంగాణ ):**హబ్సిగూడ డివిజన్ గోకులే నగర్ రామంతపూర్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ ను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా 10 సంవత్సరాల వ్యవధిలో ప్రధానమంత్రి మోడీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ మాట్లాడుతూ కరోనా సమయంలో దేశ ప్రజలను రక్షించేందుకు ప్రధాని చేసిన మోడీ సాహసాన్ని ప్రజలకు వివరించినట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పేదలకు బియ్యం పంపిణీ పథకాన్ని వివరించారు. ఉద్యమకారులు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఈటలను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆమె వెల్లడించారు. ఈటెల రాజేందర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకురాలు రాగి లతా రెడ్డి,గీతా రాణి, లక్ష్మి, మహిళా మోర్చా నేతలు పెద్ద సంఖ్యలో ప్రచారంలో పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం:ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి





**కాప్రా, ఏప్రిల్ 13 (వాస్తవ తెలంగాణ ):**నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.కాప్రా డివిజన్ చంద్ర పురి కాలనీ ఎక్స్ టెన్షన్ లో సీసీ కెమేరాల ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పాల్గొని కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దుకాణాలు, కార్యాలయాల వద్దే కాకుండా ఇంటి వద్ద కాలనీ లలో కూడా సీసీ కెమెరాలను అమర్చుకోవడం ఎక్కువైంది ఇటీవలి కాలంలో భద్రతా కోసం చాలామంది సీసీ కెమేరా లపై ఆధారపడుతున్నారని పేర్కొన్నారు.ఇళ్లలో కాని, కాలనీలలో దొంగతనాలు జరిగిన కుడా దొంగలను గుర్తించి దొంగలకు పట్టించటం లో సీసీ కెమేరాలు బాగ ఉపయోగపడతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు,బిఆర్ఎస్ నాయకులు బైరీ నవీన్ గౌడ్, కాలనీ అధ్యక్షులు సంతోష్, ప్రధాన కార్యదర్శి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన





**ఉప్పల్, ఏప్రిల్ 13(వాస్తవ తెలంగాణ ):**ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం సంగీత చంద్రశేఖర్ శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. రంగపూజ, శ్రీ విఘ్నరాజం భజే, రామ పట్టాభిషేక శబ్దం, జతిస్వరం, అన్నమాచార్య కీర్తనలు, మాధవ మామవ , శివాష్టకం మొదలైన అంశాలను అంచల్, రేష్మి తన్వి, దీక్ష, భావి, అనేక, కీర్తన, శ్రీమయి, సుజల, అనన్య మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు. నట్టువాంగం పై సంగీత చంద్రశేఖర్, గాత్రం శ్వేతా ప్రసాద్, మృదంగం పై రేణుక ప్రసాద్, వయోలిన్ పై శ్రీ చందర్ రావు, వేణువు పై ప్రమోద్ సహకరించారు. కళాకారులందరిని సత్కరించారు.

# చిలుకా నగర్ డివిజన్ బీరప్ప గడ్డ ప్రాంతంలో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పర్యటన







**చిలుకా నగర్, ఏప్రిల్ 13(వాస్తవ తెలంగాణ ):**చిలుకా నగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ ప్రాంతం లోని సౌత్ ప్రశాంత్ నగర్, నార్త్ ప్రశాంత్ నగర్ లో కార్పొరేటర్ , జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ విస్తృతంగా పర్యటించారు. అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ దృష్టికి మంచినీటి పైప్ లైన్ కొరకు తవ్విన సిసి రోడ్లను మరమ్మతు చేయాల్సిందిగా, నూతన సేవరేజ్ పైప్ లైన్ వేయాల్సిందిగా, బెండ్ అయిన కరెంటు స్తంభాలను మార్చాల్సిందిగా కోరడం జరిగింది, అదేవిధంగా 30 సంవత్సరాల నుంచి ఉన్న పాత మంచినీటి పైపులైను మార్చి నూతన మంచినీటి పైపులైను వేయించినందుకు మంచినీటి శాశ్వత పరిష్కారం లభించినందుకు కార్పొరేటర్ ను శాలువాతో సత్కరించి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ ముగిసిన వెంటనే కొత్త ప్రతిపాదనలు పెట్టి సీవరేజ్ లైన్ , సిసి రోడ్డు ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సౌత్ ప్రశాంత్ నగర్ నార్త్ ప్రశాంత్ నగర్ అసోసియేషన్ సభ్యులు బింగి శ్రీనివాస్ ,బొమ్మక్ శ్రీను, మైసయ్య, బొమ్మల రవి,సత్యనారాయణ, పరశురామ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదాల అంటే అభివృద్ధి దీవించండి :



ప్రచారంలో కుమార్తె హిమ బింధు: ఆదాల అంటే అభివృద్ధికి మారుపేరని, ప్రజలు ఈ ఎన్నికల్లో దీవిస్తే రూరల్ నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తారని, తాను ఆయన బిడ్డగా మాటిస్తున్నానని పేర్కొన్నారు%ూ% నెల్లూరు రూరల్ వైసీపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి కుమార్తె ఆదాల హిమబింధు. నెల్లూరు 31వ డివిజన్ లో హిమబింధు శనివారం ప్రచారం నిర్వహించారు. స్థానిక వైసీపి నేతలతో కలిసి టైలర్స్ కాలనీలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ఆదాల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇంఛార్జ్ గా ఉంటూనే వేల కోట్ల రూపాయలతో రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని, అదే ఎమ్మెల్యేగా ఉంటే ఇంకెంత చేస్తారో అర్ధం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. తన తండ్రి పాతికేళ్ల రాజకీయ జీవితంలో కుటుంబం కంటే కూడా ప్రజా జీవితానికే ఎక్కువ సమయం కేటాయించారని, ప్రజా సేవకు ఆదాల ప్రభాకర్ రెడ్డి ముందుంటారని హిమబింధు పేర్కొన్నారు. వచ్చే నెల 13వ తేదీ జరిగే ఎన్నికల పోలింగ్ లో ప్రజలంతా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆదాల ప్రభాకర్ రెడ్డిని దీవించాలని విజ్ఞప్తి చేశారు

# బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ను అత్యధిక మెజారీతో గెలిపించండి - రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు







**రామంతపూర్, ఏప్రిల్ 13(వాస్తవ తెలంగాణ ):** రాష్ట్ర బిజెపి పార్టీ ఆదేశానుసారం శనివారం రామంతపూర్డివిజన్లో మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో భాగంగా రామంతపూర్ డివిజన్ మహిళా మోర్చా ఆధ్వర్యంలో రామంతపూర్, వివేక్ నగర్ లో ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిసి ఈటల రాజేందర్ని గెలిపించాలని బిజెపి మహిళా నాయకురాలు బొట్టు పెట్టి ఓటర్లను అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు మాట్లాడుతూ ఈటెల రాజేందర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ మోర్చా అధ్యక్షురాలు తాళ్ల మంగ గౌడ్, అరుణ, వీణ, బండి పద్మ, ప్రేమలత, శీలం సుధారాణి తదితర మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

# గండిపాలెం లో విజయ సంకల్ప యాత్ర

## మాజీ ఎంపిటీసీ పాముల రమణయ్య ఆధ్వర్యంలో



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఉదయగిరి మండల పరిధిలోని గండిపాలెం పంచాయతీలో మాజీ ఎంపిటిసి పాముల రమణయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన మేకపాటి విజయ సంకల్ప యాత్రలో భారీ సంఖ్యలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఉదయగిరి ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్ రెడ్డిలను, ఎంపీగా విజయసాయిరెడ్డి లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరుతున్న ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకుడు సీతారామపురం మాజీ జెడ్పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పి సి అల్లూరు రాజు, దేవి శెట్టిపల్లి మాజీ సర్పంచ్ రేనాటి సుధాకర్ నాయుడు, ఉదయగిరి నియోజకవర్గం వైసీపీ యువజన విభాగ ప్రధాన కార్యదర్శి కల్లూరి రాజారెడ్డి తదితరులు.

# ఉదయగిరి మండలం వెంగళరావు నగర్ లో జగనన్న ప్రభుత్వం కి జై కొట్టిన ముస్లిమ్ సోదరులు... ముస్లిమ్ లకీ సంభందించిన 20 కుటుంబాలు మొత్తం తేదేపా నుండి వైసీపీ లో చేరిక.

..



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఉదయగిరి మండల పరిధిలోని వెంగళరావు నగర్ లో తెదేపా కి బిగ్ షాక్ తగిలింది.. ఇన్నిరోజులు తెదేపా లో ఉన్న ముస్లిమ్ కుటుంబాలు మొత్తం శనివారం వెంగళరావు నగర్ లో షేక్ హనీఫ్ నివాసం వద్ద తెదేపా నుండి వైకాపా లో చేరారు. వీరందరి కి ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజ గోపాల్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీ లోకి సాదరంగా ఆహ్వానిమ్చారు.. ఈ సందర్భంగా మేకపాటి మాట్లాడుతూ బావ ని గెలిపించాలని తపన పడుతున్న పురందేశ్వరి ముస్లిమ్ లకి 4 శాతం రిజర్వేషన్లు రద్దు చేస్తామనడం సబబు కాదని తెలిపారు.. పార్టీ లో యస్ కె . ఖాదర్ బాష, హనీఫ్, ఉమర్, ఖాజా హుస్సేన్, అహ్మద్ బాష తదితరులు కుటుంబాలు చేరారు. ఈ కార్యక్రమం లో మూలె వినయ్ కుమార్ రెడ్డి, కన్వినర్ సిఎం. ఓబుల్ రెడ్డి, జడ్పిటిసి మోడి రామాంజనేయులు, అక్కి భాస్కర్ రెడ్డి, సీతారామ పురం మండలం నాయకులు దుగ్గిరెడ్డి గురవారెడ్డి, పి సీ అల్లూరు రాజు వెంగళరావునగర్ సర్పంచ్ తిరుపతయ్య వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా చెంచురామయ్య వర్ధంతి



ఉదయగిరి ఏప్రిల్ 13 వాస్తవ తెలంగాణ ప్రతినిధి : మాజీ శాసన సభ్యులు గండిపాలెం జలాశయ సాధన కర్త స్వర్గీయ పొన్నెబోయిన చెంచు రామయ్య 22వ వర్ధంతిని శనివారం చెంచు రామయ్య నగర్ లో ఘనంగా నిర్వహించారు. మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నె బోయిన చెంచల బాబు యాదవ్ తండ్రి గారైన చెంచు రామయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన పలువురు నాయకులు, ప్రముఖులు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గానికి మొదటి బి సి శాసన సభ్యులు అయిన చెంచురామాయ్య అప్పట్లోనే ఈ ప్రాంత రైతుల పరిస్థితి గుర్తించి గండిపాలెం జలాశయం నిర్మాణానికి చేశారని 1972నుంచి 1982వరకూ ఆయన శాసన సభ్యునిగా పనిచేసారని పట్టిన పట్టు వీడకుండా ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి మంజూరు చేయించి 1975 వ సంవత్సరం ఆగస్టు నెలలో శంకుస్థాపన చేయించారని అన్నారు. 1979లో రెండు టీఎంసీల సామర్థ్యంతో ప్రాజెక్టు పూర్తి అయిందని దాని ఫలితంగా 18 వేల ఎకరాలు వరికుంటపాడు, ఉదయగిరి మండలాల్లో ఆయకట్టు పారుదల రావడంతో పాటు 35 గ్రామాలకు తాగునీటి సమస్య కూడా తీరిందని తెలిపారు. 2002లో ఆయన కన్నుమూసిన అనంతరం 2004 సంవత్సరంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిందని 2005 సంవత్సరంలో గండిపాలెం ప్రాజెక్టుకు పొన్నెబోయిన చెంచురామయ్య జలాశయంగా నామకరణం చేశారని ఇప్పటివరకు ఈ నియోజకవర్గంలో కొనసాగిన ఏ శాసనసభ్యులు కూడా నియోజకవర్గ ప్రజలకు శాశ్వతమైన పని చేయలేదని ఒక్క చెంచు రామయ్య మాత్రం ఉదయగిరి నియోజకవర్గ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.

# కేక పుట్టించిన కేజీబివి

**కార్పొరేట్ కళాశాలలకు హొధీటుగా అత్యుత్తమ ఫలితాలుహొ**

**ఉత్తమ క్రమశిక్షణ హొకారణమంటున్న విద్యావేత్తలు**




హొమర్రిపాడు.(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):ఇంటర్ ఫలితాల్లో మండల కేంద్రం మర్రిపాడు లోని ప్రభుత్వ కెజిబివి కళాశాల సత్తా చాటింది కార్పొరేట్, ప్రైవేటు కళాశాలలకు దీటు గా ఫలితాలను సాధించి ఔరా అనిపించింది . కళాశాల లోని విద్యార్థునీలు పట్ల కేజీబివి ప్రిన్సిపాల్ సిహేచ్ లక్ష్మి దేవి సూచనలతో టీచర్ల తీసుకున్న క్రమశిక్షణ చర్యలే కేజీబివి ఇంటర్ లో ఉత్తమ ఫలితాలకు కారణమని విద్యావేత్తలు విశ్లేషిస్తున్నారు. నాడు%--%నేడు కింద ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలను కల్పించిన ప్రభుత్వం కేజీబివి ని కూడా అభివృద్ధి చేసిందని ప్రభుత్వాన్ని ప్రశంసిస్తున్నారు. ఇంటర్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థునుల తల్లిదండ్రులు టీచర్ల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.కేజీబీవీ విద్యార్థినులు మొదటి సంవత్సర్నికి సంబంధించి మొత్తం 20మంది పరీక్షలకు హాజరుకాగా 17 మంది ఉత్తమ ఫలితాలతో ఉత్తీర్ణులయ్యారు. విద్యార్థిని స్పందన 486/500 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచింది.ద్వితీయ సంవత్సరానికి సంబంధించి మొత్తం 23 మంది పరీక్షలకు హాజరుకాగా 21 మంది ఉత్తీర్ణలై 91.3 % శాతం ఉత్తీర్ణత సాధించారు ఎస్. కె చస్మా 925/1000 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచింది.విద్యార్థినులను ప్రిన్సిపాల్ లక్షి దేవి టీచర్లు కళ్యాణి మేడం అభినందించారు.

# చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేయండి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్



నెల్లూరు, ఏప్రిల్ 13( వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):-సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దులు, ఇతర ప్రధాన మార్గాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద తనిఖీలను ముమ్మరంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. శనివారం వెంకటాచలం సమీపంలోని టోల్‌ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన స్టాటిటికల్ సర్వయివల్ టీం చెక్‌పోస్టును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాత్రివేళల్లో కూడా తనిఖీలను ముమ్మరంగా చేపట్టాలని, ముఖ్యంగా ట్రాన్స్‌పోర్టు వాహనాలను, లారీలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఎస్ఎస్‌టి టీమ్ లీడర్ కళారాణిని ఆదేశించారు. ఆర్టీసీ బస్సులను కూడా తనిఖీ చేయాలన్నారు. ఎటువంటి అనుమతి లేకుండా రవాణా చేసే పార్శిళ్లను తనిఖీ చేసి సీజ్ చేయాలన్నారు. ప్రతి పార్శిల్‌కు బిల్లులను సరిచూడాలన్నారు. కలెక్టర్ వెంట డిఎస్పీ వీరాంజనేయరెడ్డి, సిఐ అంకమరావు వున్నారు.



## అడవుల సంరక్షణ పై అవగాహన కార్యక్రమం

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఉదయగిరి మండలంలోని కృష్ణంపల్లి ఆర్లపడియ గ్రామాల్లో శుక్రవారం అటవీ శాఖ అడవుల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు అడవులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు వేసవి కాలంలో అడవులు అగ్నికి ఆహుతి కాకుండా కాపాడుకోవాలని అన్నారు అడవులను పరిరక్షించుకుంటే సకాలంలో వర్షాలు పడతాయని వాతావరణ కాలుష్యం ఉండదన్నారు ఈ సందర్భంగా కృష్ణం పల్లె బీట్ ఎఫ్ ఎస్ ఓ మునీర్ తెలిపారు




# ఉదయగిరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : మండల కేంద్రమైన ఉ దయగిరి పట్నంలోని ఏ ఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో తమ సత్తా చాటారు శు క్రవారం ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఫలితాలలో కళాశాలకు చెందిన జూనియర్ ఇంటర్ విభాగాలలో 76% సీనియర్ ఇంటర్ విభాగాలలో 98 శాతం ఉత్తీర్త సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ మధు కిరణ్ అధ్యాపకులు రమణ విద్యార్థులను అభినందించారు

# నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన అడిషనల్ ఎస్పీ



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఉదయగిరిలోని నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఏఆర్ అడిషనల్ ఎస్పీ నోడల్ అధికారి జి శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన నామినేషన్ కేంద్ర పరిసర ప్రాంతాలు పరిశీలించారు ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ కుమార్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు నామినేషన్ వేసే క్రమంలో తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నెహ్రూ బాబు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పోలింగ్ నిర్వహణలో పివో, ఏపీవోల పాత్ర కీలకం





## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్

నెల్లూరు, ఏప్రిల్ (వాస్తవ తెలంగాణ ప్రతినిధి):-సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నిర్వహణలో ప్రిసైడిరగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడిరగ్ అధికారుల (పీవో/ఏపివో) పాత్ర ఎంతో కీలకమని, ఎటువంటి పొరపాట్లు లేకుండా పోలింగ్ విధులను నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ పోలింగ్ అధికారులకు సూచించారు.శనివారం వెంకటాచలం సమీపంలోని క్యాబా ఇంజనీరింగ్ కళాశాలలో పివో, ఏపివోలకు నిర్వహిస్తున్న పోలింగ్ శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించారు. శిక్షణ ఇస్తున్న విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, పోలింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో పోలింగ్ అధికారుల పాత్ర ఎంతో కీలకమని, శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకుని అన్ని సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు ఈ శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సుమారు 480 మంది పివోలు, ఏపివోలు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈనెల 15న మరో విడత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కలెక్టర్ వెంట సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి చిన్న ఓబులేసు, ఎఆర్‌వో పూర్ణచంద్రరావు, డిటి మురళీ వున్నారు.

# మాల మహానాడుయూత్ ప్రెసిడెంట్ గా మద్దాల పవన్



( వాస్తవ తెలంగాణ ) పెడన: మాల మహానాడు కృష్ణాజిల్లా యూత్ ప్రెసిడెంట్ గా మద్దాల పవన్ నియమించినట్లు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు నత్త యోనరాజు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పవన్ కు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పెనమలూరు నియోజకవర్గం పరిశీలకులు యడ్లపల్లి రామ్ సుధీర్, గూడూరు ఎంపీపీ సంఘ మధుసూదన రావు, రాబర్ట్ తదితరులు పాల్గొన్నారు

# మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని

## అధికారంలోకి తెచ్చుకుందాం -కరణం గీతా



బాపట్ల జిల్లా చీరాల వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి చీరాల మునిసిపాలిటీ 29వ వార్డులో చీరాల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ కి మద్దతుగా ఫ్యాన్ గుర్తు పై ఓటు వేయవసిందిగా గడప గడపకు వెళ్లి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించిన.కరణం గీతా....గోరంట్ల సుధరాణి ..ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు కొండ్రు బాబ్జీ,వైస్ చైర్మన్ బొనిగల జై సన్ బాబు,29వ వార్డు కౌన్సిలర్ బత్తుల అనిల్,కంపా అరుణ్,కీర్తి వెంకట్రావు,సల్లూరి అనిల్, వాసిమల్ల బ్రదర్స్,జనరల్ సెక్రటరీ తుమ్మ బుజ్జి,కుంచాల శ్రీనివాసరావు, కట్టా రాము,విజయలక్ష్మి,ఇందేటి దుర్గాప్రసాద్,తన్నీరు రామయ్య, వెంకటేశ్వర్లు,పెద్దబ్బాయి, తుమ్మ శ్రీను,తుమ్మ వెంకటేష్,జొన్నాదుల శ్రీను, ప్రసాద్,కుంచాల ఘంటసాల,రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రటరీ మల్లెల లలిత రాజశేఖర్,10వ వార్డు కౌన్సిలర్-క్లస్టర్-2 మహిళా అధ్యక్షురాలు,గోలి స్వాతి రవి, కో ఆప్షన్ సభ్యులు షేక్ ఫాతిమా,చీరాల మండలం మహిళా అధ్యక్షురాలు శీలం వెంకటేశ్వరమ్మ, ఆకురాతి సుకీర్తన,వివిధ హోదాల్లో ఉన్న నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు,మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

# తపస్వి సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కెరియర్ గైడెన్ కార్యక్రమం




ఆర్మూర్ ఏప్రిల్ 13 వాస్తవ తెలంగాణ న్యూస్ ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి నందు తపస్వి సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అర్మూర్ పట్టణంలో పెర్కిట్ ప్రాంతంలో రాయల్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన కెరీర్ గైడెన్స్ప్రోగ్రానికి సుమారుగా ఆర్మూర్ పట్టణం నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు ఈ ప్రోగ్రాం లో ముఖ్య ఉద్దేశం టెన్త్ ఇంటర్ అయిపోయిన విద్యార్థులకు ఏ రంగంలో వెళ్తే బాగుంటుంది అనే తమ నైపుణ్యాన్ని ఏరకంగా పెంచుకోవచ్చు అనే దానిపై ఈ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా హైదరాబాద్ చెందిన చీర సాగర్ శ్రీనివాస్ విచ్చేసి విద్యార్థుల తమ జీవిత లక్ష్యం ఎలా సాధించాలి మరియు ఉన్నత విద్య ఉద్యోగ అవకాశాలు గురించి విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా లిక్కి శంకర్ తపస్వినేషనల్స్పోర్ట్స్ చైర్మన్ గంగాధర్ సెక్రటరీ దిలీప్ శ్రీనివాస్ పాఠశాల ప్రిన్సిపల్ శారద పి ఈ టి ప్రదీప్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# కంటికి రెప్పలా కాపాడుకుంటా పాలేరుకు ఇద్దరు పీఏలు ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

- రెండు మండలాలకు ఒకరి చొప్పున నియామకం
- పాలేరు నా సొంతిల్లు.. కంటికి రెప్పలా కాపాడుకుంటా..!
- వారానికోరోజు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో
- సమస్య ఏదైనా నేరుగా నాకే ఫోన్ చేయొచ్చు
- అందుకోసం ప్రత్యేక చరవాణి ఏర్పాటు
-పాలేరు ముఖ్య నాయకుల సమావేశంలో మంత్రి పొంగులేటి



కూసుమంచి –వాస్తవ తెలంగాణ : "పాలేరు నా సొంతిల్లు... కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నా పైన ఉంది.... ఎంత పని ఒత్తిడి ఉన్నా ఇక నుంచి వారానికోరోజు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటాను. మిగిలిన సమయాల్లోనూ అందుబాటులో ఉండేందుకు రెండు మండలాలకు ఒకరి చొప్పున ఇద్దరు పీఏలను నియామకం చేయిస్తా. ఈ ప్రక్రియ వారం రోజుల్లోనే అమలవుతుంది. పాలేరు ప్రజలకోసం ప్రత్యేకంగా కొత్త చరవాణి ద్వారా అందుబాటులో ఉండి ప్రతీ సమస్య పరిష్కారానికి చొరవ చూపుతా" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, కూసుమంచి మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో శనివారం వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్న అనంతరం ఆయన ప్రసంగించారు. ఆ వివరాలు మంత్రి మాటల్లోనే.. పాలేరు ప్రజల ఆశీస్సులు... దీవెనలతో ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రిని అయిన నేను వారిని అంటిపెట్టుకునే ఉంటా...! మూడు నెలల పాలన హడావిడిగా గడిచిపోయింది. ఎన్నో సమస్యలు పరిష్కరించినప్పటికీ... పరిష్కారానికి నోచుకోనివి ఇంకా ఉన్నాయి. వాటన్నింటిని కూడా పరిష్కరించేందుకు కొత్త ప్రణాళికను రూపొందించాను. ఇక నుంచి పాలేరుకు ప్రత్యేకంగా ఇద్దరు పీఏలను నియమిస్తా. రెండు మండలాలకు ఒక్కరు చొప్పున 24గంటలూ అందుబాటులో ఉంచుతా. రెవెన్యూ, పోలీసు, విద్యుత్, మంచినీరు.. ఇలా సమస్య ఏదైనా అది వెంటనే పరిష్కారం అయ్యేలా వారు మీకు అందుబాటులో ఉంటారు. పాలేరు నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తల కోసమే ప్రత్యేకించి కొత్త చరవాణిని అందుబాటులోకి తీసుకువస్తాను. కేవలం ఆ చరవాణిని మీ కోసమే వినియోగిస్తాను. ఏ సమయంలోనైనా ఆ చరవాణికి మీరు ఫోన్ చేసి నాతో మాట్లాడొచ్చు. నెలలో నాలుగు రోజులు, వారంలో ఒకరోజు పాలేరులో పర్యటించి మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటాను. ఏ నమ్మకంతోనైతే ఇక్కడి ప్రజలు నన్ను గెలిపించుకున్నారో ఆ నమ్మకాన్ని వమ్ము చేయబోను.... అంటూ మంత్రి పొంగులేటి తన ప్రసంగాన్ని ముగించారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజల్లోకి వెళ్లాలి: మాజీ మంత్రి జగదీష్ రెడ్డి




రామన్నపేట – వాస్తవ తెలంగాణన్యూస్ :భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో నకిరేకల్ సువర్ణ గార్డెన్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజల్లోకి వెళ్లాలని మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల నియోజకవర్గస్థాయి సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేవలం కేసీఆర్ మీద కుట్రతోనే రైతుల జీవితాలతో ప్రభుత్వం ఆటలాడారని, 420 హామీలిచ్చి మోసం చేసిన 420 పార్టీ కాంగ్రెస్ అని ప్రజలకు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామా మల్లేష్ ,నల్లగొండ,యాదాద్రిభువన గిరి జడ్పి చైర్మన్ లు బండ నరేందర్ రెడ్డి,ఎలిమినేటి సందీప్ రెడ్డి,మాజి రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, అలేరు మాజి ఎంఎల్ఏ బూడిద బిక్షమయ్య గౌడ్,ఉద్యమ నాయకులు చెరుకు సుధాకర్ గౌడ్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, ఎంపీపీ లు,జడ్పిటీసీ లు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటు అవసరం




**ఎల్బీనగర్ లో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఉప్పల శ్రీనివాస్ గుప్త**

ఎల్బీనగర్: ఏప్రిల్ : 13 : వాస్తవ తెలంగాణ న్యూస్:వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని రాష్ట్ర టూరిజం శాఖ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. మదర్ థెరిస్సా ఆశ్రయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ రింగ్ రోడ్డు కూడలిలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం ఉప్పల శ్రీనివాస్ గుప్త ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ వేసవికాలంలో తాగేందుకు గుక్కెడు నీరు లభించక ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వాహనదారులు, పాదాచారుల దాహార్తిని తీర్చేందుకు మదర్ థెరిస్సా ఆశ్రయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమని నిర్వాహకులను ఆయన అభినందించారు. వేసవికాలంలో ప్రజల దాహార్తిని గెలిచేందుకు మరిన్ని చలివేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతకుముందు ఉప్పల శ్రీనివాస్ గుప్తను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిస్సా ఆశ్రయ ఫౌండేషన్ అధ్యక్షులు సి.దత్తయ్య, ప్రధాన కార్యదర్శి అనపూసల రామస్వామి, సభ్యులు మధు, దుర్గాప్రసాద్, మహేందర్ గౌడ్, ఎస్.వెంకటేష్, రోహిత్, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



ఖమ్మం వాస్తవ తెలంగాణ : వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు గారి తమ్ముడు కోసూరి సైదారావు నూతన గృహ ప్రవేశ వేడుక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి13. 04. 2024న ఖమ్మం పట్టణ కేంద్రంలో కోసూరి సైదారావు శైలజ దంపతుల నూతన గృహ ప్రవేశ వేడుక కార్యక్రమంలో పాల్గొని సైదారావు శైలజ దంపతులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర మార్కెఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి,వైరా మున్సిపల్ చైర్మన్ సూతగాని జైపాల్,ఇండో కత్తర్ మేనేజింగ్ డైరెక్టర్ పోలిశెట్టి గిరి,వైరా మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు గుమ్మా రోశయ్య,కొణిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, సొసైటీ చైర్మన్ వైస్ చైర్మన్ నెల్లూరి రమేష్, సంపెట రవి గౌడ్, నాయకులు రాయల పుల్లయ్య, పొట్లపల్లి శేషగిరిరావు, తనికెళ్ల ఎంపీటీసీ గుండ్ల కోటేశ్వరరావు,అజ్మీర అశోక్,మద్దిని ఆదినారాయణ,యలమందల మధు,తూము అప్పారావు,వింజ%శీ% వెంకటేశ్వర్లు,నల్లమోతు లక్ష్మయ్య,కొనకంచి మోషే,అడపా మధుసూదన్ రావు,వింజ%శీ% రమేష్,మేడ వెంకటేశ్వర్లు, భోగిన్ని రాంబాబు, మోత్కూరి రామారావు, కోసూరి నాగ సైదులు, పొట్లపల్లి హస్సేన్,పెరిక రామారావు,చింతమల్ల చంద్రశేఖర్,తేజ, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి ఐఐటి నీట్ ఒలంపియాడ్ పరీక్షలో ఆక్స్ఫర్డ్ విద్యార్థుల ప్రతిభ





ఆర్మూర్ ఏప్రిల్ 13 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆర్మూర్ శివారు లోని గాంధీ నగర్ లో గల ఆక్స్ఫర్డ్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఐఐటీ నీట్ ఫౌండేషన్ మరియు ఒలంపియాడ్ పరీక్షల్లో ఆక్స్ఫర్డ్ పాఠశాలకు చెందిన 12 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి నగదు బహుమతులు కైవసం చేసుకున్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి మల్లారెడ్డి యూనివర్సిటీ హెడ్ ఆఫ్ మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్ డాక్టర్ శ్రీనాథ్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ లిడియా ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. డాక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ఉన్నత విద్యలో ఉపయోగపడే ఐఐటి జేఈఈ నీట్ లాంటి పోటీ పరీక్షల కాన్సెప్ట్ ను పాఠశాల స్థాయిలో అందించడం ఆవశ్యం అయిందని అన్నారు. ఎస్.కె. కె ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ సంస్థ వారు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ప్రతిష్టాత్మకమైన పోటీ పరీక్షల్లో ఆక్స్ఫర్డ్ పాఠశాలకు చెందిన 12 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి నగదు బహుమతులు కైవసం చేసుకోవడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులకు మంచి శిక్షణ ఇచ్చి ఇంత స్థాయికి తీసుకెళ్లిన ఉపాధ్యాయులని ఆయన అభినందించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ లిడియా మాట్లాడుతూ విద్యార్థులు బట్టి విధానానికి స్వస్తి చెప్పి కాన్సెప్ట్ ను అర్థం చేసుకొనే విధానంఅవలంబించినప్పుడే నేటి పోటీ ప్రపంచంలో నెగ్గుతారని అన్నారు. రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన హన్విత అభిజ్ఞ, నీహ, ఆద్య, ఆరాధ్య,అవియన్ రెడ్డి, శ్రీనిత్య, శ్రీచరణ్, అనన్య, సిఫ్. శ్రీవిద్య, హానిషిక్, పి. శ్రీవిద్య విద్యార్థులకు ఎస్ కె కె ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ వారి సర్టిఫికెట్లు మరియు నగదు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో పాఠశాలకరస్పాండెంట్ మానస గణేష్ పాలనాధికారిణి పద్మ పాఠశాల ఇంచార్జ్ శ్రుపన్ వైస్ ప్రిన్సిపాల్ రమేష్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పేద వృద్ధురాలు అంతక్రియలకు చేయూతనిచ్చిన మానవసేవే మాధవసేవ గ్రూప్ సభ్యులు



మానవసేవే మాధవసేవ గ్రూప్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసిన వృద్ధిరాలు లలిత కుటుంబ సభ్యులు.. వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి: మల్కాజిగిరి నియోజకవర్గం, మౌలాలి డివిజన్ పరిధిలోని డివి టౌన్ షిప్ లో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న 60 సంవత్సరాల వృద్ధురాలు లలిత శుక్రవారం అర్ధరాత్రి అనారోగ్యంతో మరణించడం జరిగింది. వృద్ధురాలి లలిత అంతక్రియలకు ఆర్థిక పరిస్థితుల వల్ల కుటుంబ సభ్యులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని మానవసేవే మాధవసేవ ప్రతినిధి కుమ్మరి రాజు దృష్టికి తీసుకురావడంతో, సదరు విషయాన్ని కుమ్మరి రాజు గ్రూప్ సభ్యులకు శనివారం ఉదయం తెలియజేయడంతో, 22 మంది గ్రూప్ సభ్యుల సహకారంతో, మృదురాలు లలిత అంత్యక్రియలకు 18 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని తన కుమారుడికి మానవసేవే మాధవసేవ ప్రతినిధులు కుమ్మరి రాజు, ఉదారి సత్యనారాయణ యాదవ్ లు శనివారం అందజేయడం జరిగింది. అంత్యక్రియలకు ఆర్థిక సహాయాన్ని అందజేసిన మానవసేవే మాధవసేవ గ్రూప్ సభ్యులందరికీ వృద్ధిరాలు లలిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా కోటార్మూర్ దేవాంగ సంఘం 30,వ వార్షికోత్సవం



ఆర్మూర్ ఏప్రిల్ 13 వాస్తవ తెలంగాణ న్యూస్ ఆర్మూర్ పట్టణంలోని కోటార్మూర్ దేవాంగ సంఘం 30 వ. వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది . ప్రతి సంవత్సరం రెండు రోజులపాటు జరిగే అమ్మవారి పూజలు ఘనంగా నిర్వహిస్తూ హెూమం నిర్వహించి అమ్మవారి నీ ఎంతో భక్తి శ్రద్ధలతో పూజించి తీర్థ ప్రసాదాలను తీసుకోవడం జరిగింది అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోటార్మూర్ దేవాంగ సంఘం అధ్యక్షులు వేల్పూర్. రాకేష్. ఉపాధ్యక్షులు గడ్డి కార్తీక్, ఉపాధ్యక్షులు పసుపుల శంకర్, దేవాంగ సంఘం మాజీ అధ్యక్షులు. డేరా, గంగా మోహన్, పసుపుల రవి, గుండె నాగయ్య, చికెన్ రాజు శుక్రవారం దేవి ఆలయ అధ్యక్షులు, తొగర్ల రాజేశ్వర్, కోశాధికారి, దొంద రమేష్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది

# కళ్ళకాల్ లో క్లాసిక్ ఫ్యామిలీ దాబా ప్రారంభించిన : మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు.



**తూముకుంట నర్సారెడ్డి.**

మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం కాళ్ళకల్ జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన 2వ బ్రాంచ్ కాళ్ళకల్ గ్రామంలో క్లాసిక్ ఫామిలీ దాబా ను మాజీ ఎమ్మెల్యే లు మైనంపల్లి హనుమంత్ రావు, మదన్ రెడ్డి,నర్సారెడ్డి లు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. క్లాసిక్ దాబా యజమానులు మోహిన్, హనుమంత్ రెడ్డి, తాజ్,నవాబ్, అక్బల్,ప్రదీప్ లు మైనంపల్లి హనుమంత్ రావ్ ల తో పాటు అతిథులందరికి శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా నిర్వాహకులు తాజ్ మాట్లాడుతూ కాళ్ళకల్ మరియు పరిసర ప్రాంతాలు రోజు రోజు కు అభివృద్ధి చెందుతున్నయని ప్రజలు తమ దిన దిన జీవితంలో భాగంగా వారంలో ఒక సారైనా కుటుంబం తో కలిసి క్లాసిక్ దాబా కు రావాలని , మెరుగైన సేవలు కల్పించడానికి ఇండియన్,చైనీస్,తందూరి, అన్నిరకాల వెజ్, నాన్ వెజ్రుచికరమైన వంటకాలు సరసమైన ధరలకు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి వారికి అందుబాటులో తీసులుకొచ్చిన క్లాసిక్ దాబా తీసుకొచ్చామని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారుకోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆవుల రాజిరెడ్డి,కాళ్ళకల్ తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు భాష బోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హస్తం గూటికి సంగారెడ్డి బిజెపి ఇంచార్జ్ పులి మామిడి రాజు



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా. ఎన్నికలవేళ భారతీయ జనతా పార్టీ కి మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్ లో గట్టి షాక్ తగిలింది ఆ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి పులిమామిడి రాజు హస్త గూటికి చేరారు ఈ మేరకు ఆయన శనివారం హైదరాబాదులో జూబ్లీహిల్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తో కలిసి చేరుకున్నారు అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు సీఎం రేవంత్ రెడ్డి పొలిమామిడి రాజుకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కాగా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు ఆకర్షితులై పార్టీలోకి వచ్చేవారికి వెల్కమ్ చెబుతున్నారు బిజెపి నుంచి కాంగ్రెస్ లోకి చేరిన పులిమామిడి రాజు ను సీఎం అభినందించారు

# ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి సంగారెడ్డి జిల్లా: ఈరోజు సదాశివపేట. పట్టణంలోని.డి .అంజయ్య మండల విద్యాధికారి, రవీంద్ర మోడల్ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కోహీర్ బెస్ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ప్రభుత్వ రవీంద్ర మోడల్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉత్తమ బోధన అందిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా బోధిస్తున్నారని మండల విద్యాధికారి డి.అంజయ్య తెలిపారు. విద్యార్థులను చదవడం, వ్రాయడం,గణితం పరిశీలించడం జరిగింది, ప్రధానోపాధ్యాయురాలు కీర్తన, ఉపాధ్యాయులకు అభినందనలు,పేద విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందిస్తున్నారు. ఈనెల 15 నుంచి ఎస్.ఎ-2 పరీక్షలు ప్రారంభమవుతున్నాయి. విద్యార్థులను పరీక్షలు వ్రాయడానికి సిద్ధం చేయాలి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఖదీర్,కీర్తన, సిఆర్పి రాజేశ్వర్ మరియు ఉపాధ్యాయులు మండల విద్యాధికారి, సదాశివపేట,పుల్కల్ మరియు చౌటాకూర్ మండలాలు. పాల్గొన్నారు

# రేపు అంబేద్కర్ జయంతి వేడుకలు కలెక్టర్



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం :సంగారెడ్డి పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఈనెల 14న నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ వల్లూరు క్రాంతి శనివారం తెలిపారు. ఉదయం 9 గంటలకు పాత బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పం అల్లంకరణ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. అధికారులు దళిత సంఘాల నాయకులు పాల్గొనాలని ఆమె సూచించారు.

# కెవిపిఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని శనివారం నిర్ణయించారు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాణిక్ మాట్లాడుతూ రక్తదానం చేయడం మరొకరికి ప్రాణదానం చేయడంతో సమానమని చెప్పారు. రక్తదానం చేయుటకు ఈత గ్రామాల నుంచి యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి జయరాజ్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అశోక్, సిఐటి జిల్లా సార్ సహాయ కార్యదర్శి యాదగిరి పాల్గొన్నారు.

# చెత్త తొలగించడంలో మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వీధిలో రోడ్డుపైన చెత్తాచెదారం వేస్తున్నారు. చెత్తను సేకరించే మున్సిపల్ వాహనారు రెగ్యులర్గా రాకపోవడంతో చెత్తను రోడ్డు పక్కనే వేస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు. చెత్తబడులకు ఒక్కొక్క బండికి రెండు కాలనీలు ఇవ్వడంతో చెత్త చేసేయడం తొలగించడం వారికి ఇబ్బందిగా మారిందని పేర్కొన్నారు. మున్సిపల్ వాహనాలు రెగ్యులర్గా రాకపోవడంతో చెత్తని రోడ్డు పక్కన వేస్తున్నారు తొలగించడంలో మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారు మునిసికల్ అధికారులు స్పందించి సిద్ధంగా తొలగించి రోడ్డుపై వేయకుండా చూడాలని కోరుచున్నారు. ప్రజలు కూడా మున్సిపల్ అధికారులకు సహకరించాలని పలువురు కోరుతున్నారు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా మున్సిపల్ వాహనాలు వచ్చినప్పుడు వాహనాలు వేయాలని సూచించారు.

# కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాజిరెడ్డి నియామకం



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శిగా జిన్నారం బిజెపి నాయకులు వంగేటి రాజిరెడ్డి నియమితులయ్యారు. శనివారం ఈ మేరకు జిల్లా కిసాన్ మోర్చా నాయకుల చేతుల మీదుగా రాజిరెడ్డి నియామక పత్రాన్ని అందుకున్నారు. సీనియర్ నాయకులు నర్సింగరావు, బిజెపి మండల శాఖ అధ్యక్షుడు కొత్త కాపు జగన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడి మెదక్ జిల్లాలో భారీ వర్షం నమోదు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా రాత్రి భారీ వర్షం కురిసిందని గడిచిన 24 గంటల్లో ఉదయం ఎన్ని గంటలకు నమోదైన వర్షపాతం అత్యధికంగా కమిటీలో 68.8 మిల్లీమీటర్లు, మనూరు 41.8, ముక్తాపూర్ 39.3, పెద్ద శంకరంపేట 33.5, నాగుల గిద్ద 28.8, రేగోడు 26.0, కోఠ్రయు 11.5, బుడగట్ మునిపల్లి 11.0, సిర్గాపూర్ తొమ్మిది పాయింట్ల మీది, అల్లాదుర్గం 8.0, మొగుడంపల్లి, సెవెన్ పాయింట్ ఎయిట్ లింగాయపల్లి, 7.3, మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని అధికారులు తెలిపారు జిల్లావ్యాప్తంగా సంగారెడ్డి మెదక్ వాతావరణం చల్లబడడంతో. రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా వీసావ్ కాలం వర పంటలు పాడవుతాయేమోనని రైతుల్లో భయాందోళన ఉన్నారు. వర్షం పడితే ఉపయోగాలు నష్టాలు ఉన్నాయని రైతులు వ్యక్తం చేస్తున్నారు.

# హెచ్చరికలు జారీచేసిన ఎస్పీ రూపేస్.



వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం :లోక్సభ ఎన్నికల నేపథ్యంలో సంగారెడ్డి జిల్లా ఎస్పీ సిహెచ్ రూపేష్ పలు రకాల హెచ్చరికలు జారీ చేశారు.. జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ల వద్ద రాత్రి పగలు 24 గంటలు తనిఖీలు కొనసాగుతాయని శనివారం మధ్యాహ్నం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఎస్పి రూపేష్ వివరించారు. సరైన పత్రాలు లేకుండా 50వేల రూపాయల కంటే ఎక్కువ డబ్బు రవాణా చేసి వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ రూపేష్ తెలిపారు. అలాగే దొంగతనం నా మద్యం పట్టుబడిన వారికి కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉన్నంతవరకు ఎవరు ఎక్కువ డబ్బు పెట్టుకోరాదని అలాగే ప్రతి విలేజ్లో కల్తీ ఈ మధ్యమం అమ్మకుండా చెరువులు తీసుకోవాలని ఎస్పీ రూపేస్ స్పష్టం చేశారు.

# నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ మయం

**ముఖ్యమంత్రి సమక్షంలో బీఆర్ఎస్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు , కో ఆప్షన్ సభ్యులుకాంగ్రెస్ లో చేరిక.**



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ లోని బిఆర్ఎస్ వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్,కౌన్సిలర్స్, మది రెడ్డీ వెంకట్ రెడ్డి,అన్నంరాజు సుమిత్రా సురేష్, సూర్వి శ్రీనివాస్ గౌడ్,కో ఆప్షన్ సభ్యులు అధం షఫీ,మరియు బిఆర్ఎస్ నాయకులు భూపాల్ రెడ్డి,రుద్రగణం మహేష్ యాదవ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. కాంగ్రెస్ అమలూ పరుస్తున్నా పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నమని తెలిపారు. రాబోయే ఎంపి ఎలక్షన్ల లో భారీ మెజారిటీ తొ పట్నం సునీత మహేందర్ రెడ్డి నీ గెలిపిస్తామని తెలిపారు.అలాగే నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి,కన్సిలర్ పంగా హరిబాబు,ర్యాల ప్రియాంక అనిల్ యాదవ్,సినియర్ నాయకులు చిన్నం రాజు ప్రభాకర్ గౌడ్,ర్యాల బాలు యాదవ్ , చిన్నాం రాజు సతీష్ గౌడ్, గణపురం కొండల్ రెడ్డి, యాదవ్,రాష్ట్ర నాయకులు హరివర్ధన్ రెడ్డీ, మేడ్చల్ ఇంచార్జీ వజ్రష్ యాదవ్, తోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసారు.రాబోయే ఎంపి ఎలక్షన్ల లో భారీ మెజారిటీ తొ పట్నం సునీత మహేందర్ రెడ్డి నీ గెలిపాస్తామని తెలిపారు.



# నడిరోడ్డుపై కాంక్రీట్ వ్యర్థాలు పారబోత

జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పారిశ్రామిక వాడలో విచ్చలవిడిగా కాంక్రీట్ వ్యర్థాలను శుక్రవారం రాత్రి రోడ్డుపై పారబోశారు. పారిశ్రామిక వాడలోని పోలీస్ స్టేషన్ రహదారి మార్గంలో గుర్తుతెలియని పరిశ్రమకు చెందిన కాంక్రీట్ వ్యర్థాలను కుప్పలుగా పారబోశారు. రాత్రి వేళల్లో రోడ్డుపై పోసిన కాంక్రీట్ వ్యర్థాలతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పారిశ్రామిక వాడ ప్రజలు కార్మికులు వాపోతున్నారు.

# నల్ల పోచమ్మ తల్లికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



అమీన్ పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో ఏర్పాటు చేసిన శ్రీ నల్ల పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో శనివారం పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వాహన తనిఖీలో 2 లక్షల 65 వేల నగదు పట్టుకున్న ఎస్ఐ: కరుణాకర్ రెడ్డి



మనోహర బాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా మెదక్ జిల్లా కల్లకాల్ లో ఏర్పాటుచేసిన పోలీస్ చెక్ పోస్ట్ వద్ద శనివారం రోజున ఎస్సై కరుణాకర్ రెడ్డి చేపట్టిన వాహన తనిఖీలలో 265000.వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు, సాగర్ సూర్య వంశి లక్ష రూపాయలు, హరినాద్ చారి 100000, బస్నాథ్ ల 65000.,ను వాహన తనిఖీ చేస్తుండగా ఎటువంటి హాజరు లేని నగదు ఉండడం గుర్తించి స్వాధీనం పరుచుకొని రసీదు ఇచ్చి సిద్దిపేట డిటిఓ కార్యాలయానికి నగదును తరలించినట్టు ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు.

# సోలక్ పల్లిలో బిజెపి ఇంటింటి ప్రచారం



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం సోలక్ పల్లి గ్రామంలో బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావుకు మద్దతుగా మండల పార్టీ అధ్యక్షుడు కొత్త కాపు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం బిజెపి యువకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను కలిసి సమగ్ర అభివృద్ధికి బిజెపి కమలం గుర్తుకే ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. వికసిత భారత్ అభివృద్ధికి మోడీ సర్కార్ ను ఆశీర్వదించాలని కోరారు.

# మేమంతా సిద్ధం'

## వైఎస్ జగన్ బస్సు యాత్ర..



అమరావతి – వాస్తవ తెలంగాణ : సార్వత్రిక ఎన్నికల్లో తుది అంకానికి వైఎస్ జగన్ రంగం సిద్ధం చేసుకున్నారు. మరోసారి అధికారంలోకి రావడమే లక్ష్యంగా మేమంతా సిద్ధం బస్సు యాత్ర పేరుతో ప్రజల్లోకి వెళ్తున్నారు. ఈబస్సు యాత్ర ఏప్రిల్ 24న శ్రీకాకుళం జిల్లాలో ముగియనుంది. బస్సు యాత్ర ముగిసిన వెంటనే శ్రీకాకుళం నుంచి నేరుగా సీఎం జగన్ పులివెందుల వెళ్లనున్నారు. ఏప్రిల్ 25న పులివెందులలో ఎన్నికలకు నామినేషన్ దాఖలు చేయనున్నారు. అనంతరం అక్కడ నుంచే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రచారానికి నాంది పలకబోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గాల పరిధిలో 100 బహిరంగ సభల్లో పాల్గొనేలాగా ఏర్పాట్లు చేస్తుంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. ప్రస్తుతం మేమంతా సిద్ధం బస్సు యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు ఏడు జిల్లాల్లో ముగిసిన నేపథ్యంలో త్వరలోనే ఎన్నికల ప్రచారానికి వెళ్లబోతున్నారు. ఇప్పటివరకు మేమంతా సిద్ధం బస్సుయాత్ర అలాగే సిద్ధం బహిరంగ సభలు జరిగిన పార్లమెంటరీ కేంద్రాలను మినహాయించి మిగిలిన నియోజకవర్గాల్లో రోజుకి నాలుగు నుంచి ఐదు సభలు ఉండేలాగా కార్యాచరణను సిద్ధం చేస్తుంది వైసీపీ. అందుకోసం ప్రత్యేకించి ఇన్చార్జిలను సైతం నియమించబోతోంది. వీటికోసం ప్రత్యేకంగా ఏఏ నియోజకవర్గాల్లో సభలు జరగాలి ఏ నియోజకవర్గాల్లో పర్యటించాలి, ఎప్పుడు పర్యటించాలి, ఎలా పర్యటించాలి అనే దానిపైన రూట్ మ్యాప్ సిద్ధం చేస్తోంది. సభలు, సమావేశాల్లో పాల్గొనేందుకు హెలికాప్టర్?ను వినియోగించనున్నారు సీఎం జగన్.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే




సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి జిల్లా తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ యూనిట్లు మరియు అర్థశాస్త్ర విభాగమధ్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగిందని ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశం తెలిపినారు. 19వ శతాబ్దంలో కులము, మతవ్యవస్థలకు వ్యతిరేకంగా అణగారిన వర్గాల సమాన హక్కులను కాపాడుటకు, వారి అభ్యున్నతికి నిరంతరము కృషి చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అని తెలిపినారు. అణగారిన వర్గాల కు సమాన హక్కులను కల్పించడానికి తన మిత్రులతో కలిసి సత్యశోధకు సమాజ్ ను ఏర్పాటు చేసి, సమాజంలో సమానత్వాన్ని కాపాడడానికి, అంటరానితనం, కుల వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడుతూ సమాజంలోని సాంఘిక దురాచారాలను నిర్మూలించడానికి నిరంతరం కృషి చేస్తూ తన జీవితాన్ని సమాజ సేవకే అంకితం చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని తెలిపినారు. మహిళలు, బాలికలు అణగారిన వర్గాలకు విద్యను అందించుటకు నిరంతరము కృషి చేయడమే కాక మొట్టమొదట పూణేలో బాలిక విద్యాలయాన్ని ఏర్పాటు చేసినటువంటి వ్యక్తి పూలే అని, అతని ఆశయాలు, ఆలోచనలు సమాజం పట్ల అతనికి ఉన్న దృక్పదాలు నేటి యువతకు ఆదర్శమనీ, పూలే యొక్క ఆదర్శాలను భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత యువతదేనని తెలిపినారు. సమాజంలో క్షుద్ర వర్ణాల హక్కుల కొరకే పోరాటం కాక అగ్రవర్ణాల వితంతు వివాహాల కొరకు నిరంతరంగా కృషిచేసిన సమజవాది మహాత్మా పూలే అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జగదీశ్వర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ముఖ్య నేతల సమావేశంలో పాల్గొన్న: ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి

### ఎమ్మెల్యే: సునీత లక్ష్మారెడ్డి



తూప్రాన్ వాస్తవ తెలంగాణ వెల్దుర్తి న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని వెల్దుర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వెల్దుర్తి ఉమ్మడి మండల పరిధిలోని కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేద విద్యార్థులకు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి వారికి అండగా నిలుస్తానని తెలిపారు, ఉమ్మడి మెదక్ జిల్లాలో తనకు ఎంతగానో పట్టు ఉందని ప్రజల సమస్యల పై అవగాహన ఉందని వారి సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా కృషి చేస్తానని వెంకటరామిరెడ్డి తెలిపారు. కార్యకర్తలు గ్రూపు తగాదాలను పక్కనపెట్టి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలకు అండగా పార్టీ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ పథకలు అమలు చేస్తామని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వం ఒక్కటి కూడా అమలు చేయలేదని విమర్శించారు. రైతులు పంట నష్టపోయి ఎంతో ఇబ్బంది పడుతున్న వారికి భరోసా కల్పించడంలో కాంగ్రెస్ నాయకులు విఫలమయ్యారని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల పంట నష్టపోయిన అధికారంలో ఉన్న కాంగ్రెస్ మాత్రం స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు బీఆర్ఎస్ ద్వారానే ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూపాల్ రెడ్డి ,%గ్రుజ% రమేష్ గౌడ్, సింగేపల్లి గోపి మాసాయిపేట మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్ చంద్ర గౌడ్ శివంపేట్ ఎంపీపీ హరికృష్ణ . ఎంపిటిసి మోహన్ రెడ్డి, మాజీ మెదక్ మార్కెట్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్ కౌడిపల్లి ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి ఇతర సర్పంచులు పాల్గొన్నారు

# నయాబ్ డెవలపర్స్ మహమ్మద్ వాజిద్ గారితో పవిత్ర రంజాన్ పండుగను జరుపుకున్న-బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గము ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతిని: సంగారెడ్డి జిల్లా, సదాశివపేట పట్టణంలో నయాబ్ రియల్ ఎస్టేట్ అండ్ డెవలపర్స్ మహమ్మద్ వాజిద్ తన స్వగృహమునకు పవిత్ర రంజాన్ పండుగను పునస్కరించుకొని బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గము ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ ను ఆహ్వానించారు. నయాబ్ రియల్ ఎస్టేట్ అండ్ డెవలపర్స్ మహమ్మద్ వాజిద్ పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా మధురానుభూతితో కూడిన సోదర భావంతో, స్నేహభావంతో, బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గము ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ ను ఇంటికి ఆహ్వానించి పవిత్ర రంజాన్ పండుగ జరుపుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉందని తెలియజేశారు. ఈ సందర్భంలో పవిత్ర రంజాన్ పండుగను పునస్కరించుకొని బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గము ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ మన ఆలోచన విధానం బాగుంటే, మన ఆశయాలు బాగుంటే, విజయం అదంతట అదే వస్తుందని అందుకు ప్రతిరూపకంగా ఆత్మీయ స్నేహితుడైన, సోదరుడైన నయాబ్ రియల్ ఎస్టేట్ అండ్ డెవలపర్స్ వాజిద్ అని పవిత్ర రంజాన్ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా ఆ అల్లా నయాబ్ డెవలపర్స్ అండ్ రియల్ ఎస్టేట్ వాజిద్ ను సుఖ సంతోషాలతో , దినదిన అభివృద్ధి పథంలో ఉండే విధంగా వారిని వారి కుటుంబ సభ్యులను చూడాలని పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# తారా కళాశాలలో ఈనెల 16న మెగా రక్తదాన శిబిరం



సదాశివపేట వాసు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ యూనిట్లు, ఎన్సిసి, రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టరేట్, హైదరాబాద్ మరియు ఎన్ఎస్ఎస్ సెల్, ఉస్మానియా విశ్వవిద్యాలయము వారి ఆదేశాల మేరకు తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఈ నెల 16న మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ఏ వెంకటేశం తెలిపినారు రక్తదానం మహాదానమని, రక్తాన్ని దానం చేసి పదిమంది ప్రాణాలను కాపాడాలనే ఉద్దేశంతో తారా కళాశాలలో మెగా రక్తదాన శిబిరాన్ని సంగారెడ్డి జిల్లా ఆసుపత్రి వారి సహకారంతో ఈనెల 16న నిర్వహిస్తున్నామని, ఈ రక్తదాన శిబిరంలో ఎవరైనా పాల్గొనవచ్చని, యువత ,ప్రజలు, కళాశాల విద్యార్థులు ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరినారు. ఎండాకాలంలో వివిధ వ్యాధులతో రక్తము కొరత వల్ల అనేక మంది చిన్న పిల్లలు మరణాల బారిన పడుతున్నారని ,వారిని రక్షించాలని ఉద్దేశంతో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపినారు. రక్తదానము చేయడం వల్ల ఎటువంటి నష్టము జరగదని, 6 గంటలలోపు కొత్త రక్తము శరీరంలో ఉద్భవిస్తుందని అదేవిధంగా రక్తదానం వల్ల పదిమంది ప్రాణాలను కాపాడిన వారమైతామని, కావున రక్తాన్ని దానం చేసి ప్రాణాలను కాపాడదామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్ డాక్టర్ పద్మజ డాక్టర్ సిద్ధులు డాక్టర్ అభిజిత్ శివ దీప్తి ఎన్సిసి అధికారి డాక్టర్ మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని సన్మానించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు ని నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ , మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నర్సారెడ్డి భూపతి రెడ్డిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ : శుక్రవారం టీపీసిసి ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి,ఆవుల జగన్ యాదవ్,వెంగయ్య చౌదరీ,ఆవుల జగదీష్ యాదవ్ , నాగరాజ్ యాదవ్,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఇందిరా,సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా,తలారి సాయి ముదిరాజ్, మధుసూదన్ రెడ్డి,శ్రీ హర్ష ఆమంచి,మురిగేశ్,ఉదయ్, సురేంద్ర కుమార్ యాదవ్,ఆయా డివిజన్ల ఇతర ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి పార్టీలో చేరిన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం వారు మాట్లాడుతూ పాత మరియు కొత్త నాయకులందరూ సమన్వయంతో పనిచేసి మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# సంగారెడ్డిలో ఎల్లుండి మహా ర్యాలీబీ జగ్గారెడ్డి మాజీ ఎమ్మెల్యే

సంగారెడ్డి వాసవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి పట్టణంలో ఈనెల 14వ తేదీన అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగే మహా ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక మాజీ ఎమ్మెల్యే డిసిసిబి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ఎల్లుండి ఆదివారం సాయంత్రం 4:30 గంటలకుసంగారెడ్డిలో ఎల్లుండి మహా ర్యాలీబీ జగ్గారెడ్డి మాజీ ఎమ్మెల్యే టిఎస్ఆర్ గార్డెను సంగారెడ్డి పాత బస్టాండ్ వరకు విగ్రహం వరకు ర్యాలీ జరుగుతుందన్నారు అందుకే సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

# సంగారెడ్డి 14న రన్ సర్ అంబేద్కర్ జయప్రదం చేయాలి.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈనెల 14న సంగారెడ్డి లో నిర్వహించి అంబేద్కర్ను జయప్రదం చేయాలని అంబేద్కర్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు కొండపూర్ జగన్ కోరారు. సంగారెడ్డి లోని కార్యాలయంలో శుక్రవారం కరపత్రాలను విడుదల చేశారు జగన్ మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు ప్రభుత్వ అత్యధిక గ్రామంలో మంచి పాత బస్టాండ్ వరకు కార్యక్రమంలో జరుగుతుందని చెప్పారు పాల్గొనాలని కోరారు



Publisher,Owner by:CHINTHALA RAMAKRISHNA,H.No.9-17/2A Mandal,: GUMMADIDLA Dist:SANGAREDDY,T.State 502313.
Editor:CHINTHALA RAMAKRISHNA,Printer :MALLIKARJUNANAGAR.D.No.465/1Mandal,:GUMMADIDLA Dist: SANGAREDDY, TS,.RNI NO:TELTEL/2022/81794.Phone :8499902850